www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 5 అక్టోబర్ 2023
5
వైఎస్ఆర్

శనగ విత్తన నమోదు ప్రారంభం

వల్లూరు : మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాల్లో శనగ విత్తన నమోదు బుధవారం నుంచి ప్రారంభించామని మండల వ్యవసాయ అధికారిణి సాయి జ్యోతి తెలిపారు. వల్లూరు మండలానికి సంబంధించి 2460 క్వింటాలు జెజి 11వ రకం శనగ విత్తనాలు మంజూరైనట్లు తెలిపారు. దీనికి సంబంధించి రైతులకు 40 శాతం సబ్సిడీతో ఇస్తామన్నారు. క్వింటా శనగ విత్తనం ధర రూ.8100 ఉండగా సబ్సిడీ రూ 3240 పోను రైతు వాటా రూ 4860 చెల్లించాల్సి ఉంటుందన్నారు. శనగ విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్‌తో సంబంధిత రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకొని శనగ విత్తనాలు పొందాలని తెలిపారు. గతంలో ఎకరాకు 25 కిలోల చొప్పున పంపిణీ చేసే వారని ఇప్పుడు ఎకరాకు 40 కిలోల చొప్పున పంపిణీ చేస్తామని తెలిపారు. 0-0.5 ఎకరాల విస్తీర్ణం ఉన్న రైతులకు 20 కిలోల బస్తా ఒకటి, 0.5-1.0 ఎకరా విస్తరణ ఉన్న రైతులకు 20 కిలోల బస్తాలు రెండు చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాల విస్తీర్ణం ఉన్న రైతులకు 200 కిలోల విత్తనాలు పంపిణీ చేస్తామని తెలిపారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి-చక్రాయపేట

స్థానిక సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కారం అందించేలా మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం చక్రాయపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు జెసి గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పులివెందుల ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్క మండలంలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజా సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ స్పందన కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు, ఇంటి పట్టా సమస్యలు, కరెంటు మీటర్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని.. ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు, డిసిఒ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ, వ్యవసాయ శాఖ జెడి, ఎపిఎంఐపి పీడీ, సెట్కో సిఇఒ, ఎంపిడిఒ శివారెడ్డి, తహశీల్దార్ రాజశింహా నరేంద్ర, జడ్‌పిటిసి శివారెడ్డి, ఎంపిపి మాధవి బాలక్రిష్ణ, ఎడి శ్రీకాంత్‌రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ నవత్ బాబు, సురభి చక్రాయపేట పిహెచ్‌సి సిబ్బంది, జిల్లా శాఖ మండల శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

పోస్టల్ సిబ్బంది సమ్మె

సమ్మెలో పాల్గొన్న పోస్టల్ సిబ్బంది

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

పట్టణంలోని సబ్ పోస్టాఫీసు పరిధిలోని అన్ని బ్రాంచి పోస్టు మాస్టర్లు, ఇడి పేకర్స్ పోస్టాఫీసు దగ్గర బుధవారం సమ్మెకు దిగారు. ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ పిలుపు మేరకు ఒక్కరోజు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా పోస్టల్ యూనియన్ నాయకులు నారాయణరెడ్డి, ప్రకాశం, కొండలరావు, గుర్రప్ప మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు వెంటనే అమలు చేయాలన్నారు. 8 గంటలపని, పెన్షన్‌తో సహ అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలన్నారు. సీనియర్ జిడిఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ రూ.5 లక్షలకు పెంచాలని, సెలవు లీవ్‌ను 180 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పించాలని, జిడిఎస్ వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, ఎన్‌డిబిఎస్‌కు జిడిఎస్ కాంట్రిబ్యుషన్ 10 శాతం డిపార్ట్మెంట్ 10 శాతం కాంట్రిబ్యుషన్ ఇవ్వాలని పేర్కొన్నారు. తాత్కాలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిపిఎంలు ఇందిరా ప్రియదర్శిని, సుబ్బారెడ్డి, కొండలరావు, గుర్రప్ప, ప్రసాద్, శివమ్మ, సుభాషిణి, నితీష్, ప్రసాద్, రమేష్, దస్తగిరి, రామిరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

మీడియాపై దాడులను సహించబోం : సిపిఎం

ప్రజాశక్తి కడప అర్బన్

మీడియాపై కేంద్ర ప్రభుత్వ దాడులను సహించబోమని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం స్వతంత్ర మీడియాపై మరోసారి ఉక్కుపాదం మోపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తప్పుడు ఆదేశాల ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్మెంట్ తప్పుడు సమాచారం పోలీసులకు ఇచ్చి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న జాతీయ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టుల ఇళ్లపై, శాస్త్రవేత్తల, చరిత్రకారుల, కళాకారుల, ప్రతిపక్ష నాయకుల ఇండ్లపై దాడులు చేసి, వారిపై క్రూరమైన 'ఊపా' చట్టాన్ని ఉపయోగించడం దారుణమని పేర్కొన్నారు. ఇలాంటి చట్టాలు ప్రజాస్వామ్య వ్యవస్థలో చేయకూడదని సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పు వెలువడించినప్పటికీ బిజెపి ప్రభుత్వం ఖాతర్ చేయడం లేదని విమర్శించారు. దేశభక్తులపై, ప్రజాతంత్ర వాదులపై, లౌకికవాదులపై, దళిత బహుజన మేధావులపై, వామపక్ష మేధావులపై ప్రయోగించటం భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన భావ ప్రకటనకు, పౌర హక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను ఉల్లంగనేనన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మనోహర్, ఎ.రామ్మోహన్, ఐ.ఎన్.సుబ్బమ్మ, జి.శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులురెడ్డి, బి.దస్తగిరిరెడ్డి పాల్గొన్నారు. **బద్వేలు** : మీడియాపై దాడి సరికాదని సిపిఎం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు చాంద్‌బాషా అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న మీడియాపై తన ఇష్టంవచ్చినట్లు వ్యవహరిస్తోందన్నారు. సమావేశంలో నాయకులు మస్తాన్, నాగార్జున, రమణయ్య, వెంకటసుబ్బయ్య, చిన్న మస్తాన్ పాల్గొన్నారు

పుట్లంపల్లె చెరువును కాపాడండి

ప్రజాశక్తి-కడప అర్బన్

పుట్లంపల్లి చెరువును ఆక్రమణ నుంచి కాపాడాలని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం చెరువు ఆక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులో సుమారు 5.87 ఎకరాలు భూమిని చుట్టూ ప్రహరీ నిర్మించి ప్లాట్లు అమ్మేందుకు సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు. మైదుకూరు ఎమ్మెల్యే రఘురాంరెడ్డి చెరువుకు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించారని తెలిపారు. నగరానికి చుట్టుపక్కల ఉన్న చెరువులు, వంకలు, కాలువలు, కుంటలు కాపాడాలని పైస్థాయి నుంచి ఆదేశాలు అందాయని తహశీల్దార్ శివరామిరెడ్డి కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారని విమర్శించారు. పేదలు, సామాన్య ప్రజలకు సంబంధించిన స్థలాలు ఖాళీ చేయించిన వ్యక్తి, అధికార పార్టీకి సంబంధించిన స్థలాలు జోలికి వెళ్లలేదన్నారు. పర్యటనలో సిపిఎం రాష్ట్ర నాయకులు నారాయణ, అన్వేష్, సిపిఐ నగర కార్యదర్శి వెంకటశివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలేశు, బిఎస్‌పి నాయకులు గుర్రప్ప, సిపిఐ ఎంఎల్ నాయకులు రాము, ఆమ్‌ఆద్మీ నాయకులు శ్రీనివాసులు, ఎంఆర్‌ఎఫ్ నాయకులు దస్తగిరి, లోక్‌సత్తా, దేవరకృష్ణ, హేతువాద సంఘం నాయకులు ప్రసాద్, రసూల్ పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-కలసపాడు

ఎన్నికలు ఎప్పుడు జరిగినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక చిత్త మనోహర్‌రెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ, గృహసారథులు, వాలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరంలో రాష్ట్ర అభివృద్ధి కోసం సుమారు రూ.5 లక్షల కోట్లను ప్రజలకు వారి ఖాతాలలో జమ చేశారని తెలిపారు. బద్వేల్ నియోజకవర్గంలో 80 వేల కుటుంబాలకు గాను సుమారు రూ. 3 వేల కోట్లను డిపిపి స్కీం కింద ప్రజలకు అందజేశారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల కాలంలో ప్రతి కార్యకర్త బలహీన పడకుండా అన్ని విధాలుగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తిరిగి గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి అంకన్న గురువురెడ్డి, ఎంపిపి నారాయణ, మాజీ ఎంపిపి సుధా రామకష్ణారెడ్డి, మండల కన్వీనర్, సగిలి సుదర్శన్, జెసిఎస్ మండల కన్వీనర్ చిత్త రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి భాస్కర్ రెడ్డి, వావిళ్ళ గురయ్యా, సింగల్ విండో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, శశికళ, ఎంపిటిసిలు దామోదర్ రెడ్డి, షరీఫ్, రమేష్, నారాయణరెడ్డి, వైసిపి మండల యూత్ ప్రెసిడెంట్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

చిదానంద గౌడ్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి -కడప సిటీ

చిదానంద గౌడ్ బిసిలకు చేసిన సేవలు మరువలేనివని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి అన్నారు. బుధవారం బిసి భవన్‌లో చిదానంద గౌడ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిదానంద గౌడ్ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా చేసిన సేవలు మరపురానివని కొనియాడారు. చిన్న వయసులోనే అయన మరణించడం చాల బాధాకరమన్నారు. ఆయన లేని లోటు బిసి సంఘానికి లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వర్కంగ్ ప్రసిడెంట్ గోవిందు నాగరాజు, ఉపాధ్యక్షులు పస్తం అంజి, కోశాధికారి మనుబోలు శ్రీనివాసులు, అర్ల గంగయ్య, హరిప్రసాద్, బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

జ్వరాలపై వైద్యాధికారులు దృష్టి సారించాలి

ప్రజాశక్తి - కడప

విష జ్వరాలు పెరుగుతున్నాయని, వాటిపైన వైద్యాధికారులు, నగరపాలక సంస్థ అధికారులు దృష్టి సాధించాలని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చేపల పుల్లయ్య కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల, డ్రైనేజీ వాటర్ వల్ల దోమల బెడద వల్ల జ్వరాలు పెరుగుతున్నాయని వాటిని నియంత్రించాలని నగర పాలక సంస్థను కోరారు. నగరంలోని అన్ని డివిజన్లో యుద్ధ ప్రాతి పదికన మురికి కాలువలు క్లీన్ చేయించి, పేరుకుపోకుండా చూడాలన్నారు.

సుగుణాకర్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-కడప అర్బన్

వైవీయూ బయో టెక్నాలజీ శాఖ పరిశోధకులు వై.జె.సుగుణాకర్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆచార్యులు పి.చంద్రమతి శంకర్ పర్యవేక్షణలో స్టడీస్ అన్ గ్రీన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ సిల్వర్ నానోపార్టికల్స్ ఫ్రమ్ అన్నోనా రెటిక్యులం ఎల్. లీఫ్ ఎక్స్ ట్రాక్ట్ అండ్ స్క్రీనింగ్ ఆఫ్ యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్ అండ్ యాంటీ క్యాన్సర్ యాక్టివిటీస్ అనే అంశంపై చేసిన పరిశోధన చేసి గ్రంథాన్ని పరీక్షల విభాగానికి సమర్పించారు. సుగుణాకర్‌కు వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య ఈశ్వరరెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. సుగుణాకర్‌ను విసి సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి అభినందనందించారు.

హక్కులు సాధించుకుందాం

ప్రజాశక్తి - కడప

బుడగజంగాలు సంఘటితంగా మన హక్కులు సాధించుకుందామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం కడప నగరంలో బుడగజంగాల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్, జిల్లా నాయకులు డి.శ్రీరాములు, ధూపం

మాట్లాడుతున్న మనోహర్

రాజు, కొండయ్య మాట్లాడుతూ బేడ బుడగజంగం సంక్షేమ సంఘం కృషి వల్ల మన ఉనికిని ప్రభుత్వం స్పందించి ఎస్సీ జాబితాలో జరిగిన తప్పిదాలను సవరణ చేయుటకే క్యాబినెట్‌లో, అసెంబ్లీలోను తీర్మానం చేసి, కేంద్రానికి పంపడం శుభసూచకమని పేర్కొన్నారు. సమావేశంలో బుడగజంగం కాలనీ వాసులు యస్.ఎర్రన్న, సి.శివాజీ, కె.మోహన్ పాల్గొన్నారు. **ఎమ్మెల్యేకు సన్మానం** :బేడ బుడగ జంగాలను ఎస్సీలో కలిపేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆ సంఘం నాయకులు పస్తం అంజి ఆధ్వర్యంలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు యాసిన్ భాష, నాయకులు కె.లక్ష్మయ్య, డి.రాముడు, ఆంజనేయులు, చిన్న వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

వందనకు ఉత్తమ వాలంటీర్ అవార్డు

ప్రజాశక్తి-కడప అర్బన్

కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ ఎన్.వందనకు వైవీయూ ఉత్తమ వాలంటీర్ అవార్డును అందించిందని ప్రిన్సిపల్ డాక్టర్ వి.సలీం బాషా ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని ఎన్.వందన కళాశాల స్థాయిలో ఉత్తమ సేవలు అందించడమే కాకుండా గత సంవత్సరం ఫ్రీ రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంపులో పది రోజులు గుజరాత్ రాష్ట్రంలో పేర్కొన్నారు. వందనను ప్రిన్సిపల్‌తో పాటు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ జి.విజయలక్ష్మి దేవి, డాక్టర్ పి.శచిదేవి అభినందించారు.

జిజిహెచ్‌కు ఉక్కపోత!

- కాన్పుల వార్డులో ఇక్కట్లు
- వెయిటింగ్ హాలుకు బాలింతల పరుగులు
- పట్టని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రభుత్వ సర్వజనాస్పత్రికి పురిటినొప్పులు తప్పడం లేదు. రాయలసీమ జిల్లాల నుంచి జిల్లా ప్రభుత్వ సర్వజనాస్పత్రి వైద్య సేవల నిమిత్తం ప్రతిరోజూ వందలాది రోగులు రావడం తెలిసిందే. సుఖప్రసవాల సేవలు మెరుగుపడిన నేపథ్యంలో గర్భిణులు తాకిడి గణనీయంగా పెరిగింది. ఇటువంటి పాజిటివ్ పరిస్థితుల నేపథ్యంలో లేబరువార్డు, కాన్పులవార్డుల్లో మౌలిక వసతులను కల్పించడంలో జిజిహెచ్ అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవ హరిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. జిల్లా ప్రభుత్వ సర్వజనాస్పత్రి మౌలిక వసతుల కల్పనలో నీరస పడింది. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో లేబర్, కాన్పుల వార్డుల్లో ఉక్కపోతను భరించలేని గర్భిణులు, బాలింతలు వెయిటింగ్ హాలుకు రోజుల వ్యవధిలోని పిల్లలను తీసుకుని బారులు తీరుతున్న దృశ్యం కనిపించింది. జిల్లా ప్రభుత్వ సర్వజనాస్పపత్రిలో సుఖప్రసవాల సేవలు గణనీయంగా మెరుగు పడిన నేపథ్యంలో ప్రతి రోజూ వందలాది మంది గర్భిణులు రావడం సర్వసాధారణమైంది. వైద్యసేవల అనంతరం ప్రతిరోజూ సుమారు 40 నుంచి 50 సుఖ ప్రసవాలు చేస్తున్నారు. ఇదే సేవలకు ప్రయివేటు, కార్పొరేట్ ఆస్ప త్రిల్లో ఒక్కో సుఖప్రసవానికి రూ.30 వేలు, ఆపరేషన్ అవసరమైన వారికి రూ.50 వేలకుపైగా ఛార్జీలు వసూలు చేస్తున్న నేపథ్యంలో పేదలతోపాటు సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి ప్రభుత్వ సర్వ జనాస్పత్రి బారిన పడుతుండడం గమనార్హం. ఇటువంటి పాజిటివ్ పరిస్థితుల నేపథ్యంలో జిజిహెచ్ యంత్రాంగం వైద్యసేవల మీద కల్పించిన నమ్మకం, మౌలిక వసతుల కల్పనలో కల్పించడం లేదని చెప్పవచ్చు. తరుచుగా ఫ్యాన్‌లు ఎసి యంత్రాలను అప్‌డేట్ చేయక పోవడంతో తరుచుగా మరమ్మతుల బారిన పడుతున్నాయనే వాదన వినిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఒకే బెడ్ మీద ఇద్దరు, ముగ్గురు బాలింతలు ఉండి సేవలు పొందడానికి సిద్ధ పడు తున్న సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో గర్భిణులకు మౌలిక వసతుల కల్పనపై జిజిహెచ్ యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తరుచుగా పనిచేయని ఫ్యాన్‌లు, ఎయిర్ కండిషన్ యంత్రాల నేపథ్యంలో బాలింతలు పురిటి బిడ్డలను వెయింటింగ్ హాలుకు తీసుకొచ్చి గుడ్డల సహాయంతో విసురు తూ పిల్లలను ఉక్కపోత బారి నుంచి తప్పించే ప్రయత్నం చేయడం విస్మయాన్ని కలిగిస్తోంది. దీనిపై లేబర్‌వార్డు హెచ్‌ఒడిని సంప్రదించగా ఫ్యాన్స్, ఎసిలు సక్రమంగా పని చేస్తున్నాయని, బాలింతలు ఎం దుకు బయటికి వెళ్తున్నారో పరిశీలిస్తామని చెబుతున్నారు. బాలింతలు బెడ్ మీద నుంచి బయటికి రావడానికి సెక్యూరిటీ ఏమైందని, పిల్లలు, బాలింతలు ఇన్‌ఫెక్షన్ బారిన పడితే పరిస్థితేమిటని ప్రశ్నిం చగా సెక్యూరిటీని పటిష్టం చేస్తామని పేర్కొనడం గమనార్హం. దీనిపై సూపరింటెండెంట్‌ను ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.

ఉక్కపోతతో రిమ్స్‌లో ఆరుబయట నిద్రిస్తున్న బాలింతలు, రోగులు

తొలి తెలుగు రామాయణ కవయిత్రి మొల్ల కీర్తి ఘనం

- వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్

మొల్ల స్మారక స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న విసి సుధాకర్

ప్రజాశక్తి-కడప అర్బన్

మొల్ల సాహితీ పీఠం ఆధ్వర్యంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'మొల్ల సాహితీ స్మారక స్తూపం' ఆవిష్కరించుకోవడం మొల్ల కీర్తిని ఇనుమడింపజేసినట్లేనని వైవీయూ విసి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ప్రాంగణంలో బుధవారం మొల్ల సాహితీ పీఠం ఆధ్వర్యంలో 'మొల్ల సాహితీ స్మారక స్తూపం' ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి చింతా సుధాకర్ మాట్లాడుతూ మొల్లమాంబ సంస్కృత వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువదించి తెలుగు సాహిత్య చరిత్రలో తొలి కవయిత్రిగా స్థానం సంపాదించుకోగా ఆమె కీర్తిని చిరస్థాయిగా నిలిపిన ఘనత గానుగపెంట హనుమంతరావుకు దక్కుతుందన్నారు. బద్వేలు సమీపంలోని గోపవరాన్ని మొల్ల జన్మస్థలంగా గుర్తించి, ఆ ప్రాంతంలో మొల్లమాంబ విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు ఆ ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడం వెనుక గానుగపెంట చేసిన కృషి అభినందనీయమన్నారు. మొల్ల పేరుపైన పీఠాన్ని ఏర్పాటు చేసి మొల్ల జయంతిని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తూ పురస్కారాలు ప్రదానం చేయడం విశేషమన్నారు. గానుగపెంట హనుమంతరావును ఘనంగా సత్కరించారు. పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఇటీవల యోగి వేమన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ బ్లాకులో ఉన్న సమావేశ మందిరానికి 'మొల్ల సమావేశ మందిరం'గా నామకరణం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. మొల్ల పేరు ప్రస్తావనకు వచ్చినపుడు గానుగపెంట హనుమంతరావు స్మరణకు వచ్చేలా విశేషంగా కార్యక్రమాలు చేస్తూ చరిత్రలో నిలిచిపోయారన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ సాహిత్య నిలయంగా విరాజిల్లుతున్న బ్రౌన్ కేంద్రంలో మొల్ల సాహితీ స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఎంతో శ్రమకోర్చి స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేసిన గానుగపెంట హనుమంతరావు అభినందనీయుడన్నారు. సాహితీ పరిమళాలు వెదజల్లేలా భవిష్యత్తులో ఈ స్తూపం నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో మొల్ల సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ గానుగపెంట హనుమంతరావు, విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యాపకులు ఆచార్య పి.రమాదేవి, విశ్రాంత తెలుగు పండితులు డాక్టర్ వెల్లాల వేంకటేశ్వరాచారి, వైస్‌ఛాన్సలర్ పి.ఎ నాగరాజు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, పి.చంద్రకిశోర్, జె.లక్ష్మన్న, అరుణ పాల్గొన్నారు.

హజ్ హౌస్‌కు నూతన శోభ

ప్రజాశక్తి-కడప అర్బన్

హజ్ హౌస్‌కు అన్నివిధాల మౌలిక వసతులు కల్పించి త్వరలో జిల్లా వాసులకు అందుబాటులోకి తెస్తామని డిప్యూటీ సిఎం అంజాజ్ బాషా అన్నారు. బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాలులో హజ్ హౌస్ రెన్నోవేషన్‌పై ఎపి అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ అధికారులు, హజ్ హౌస్ కమిటీ సభ్యులతో డిప్యూటీ సిఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపలో నిర్మాణం జరిగి అసంపూర్తిగా ఉన్న హజ్ హౌస్ పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పది కోట్ల మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఏపీ స్టేట్ హౌస్ కమిటీ ఇఒ అబ్దుల్ ఖాదర్, కడప హజ్ హౌస్ కమిటీ చైర్మన్ గౌస్లాజం, ఎపి అర్బన్ ఇన్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ అధికారులు అభిషేక్ బాలాజీ పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం సిబ్బందికి గ్రీవెన్స్‌డే : ఎస్‌పి

ప్రజాశక్తి-కడప అర్బన్

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి వారి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు రూపొందిస్తామని ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పోలీసు సంక్షేమ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం పోలీసు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఎలాంటి సంక్షేమ చర్యలు అమలవుతున్నాయో సమీక్షించారు. వీటిని కొనసాగించడంతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. సిబ్బంది తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా ప్రతి శుక్రవారం 'గ్రీవెన్స్ డే' నిర్వహిస్తామన్నారు. సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. సమావేశంలో ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, ఎఆర్ డిఎస్‌పి బి.రమణయ్య, డిపిఒ ఎఒ జ్యోతి, ఆర్‌ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, శ్రీశైలం రెడ్డి, ఆర్.ఎస్.ఐ రామస్వామి రాజు, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

హోరాహోరీగా సాగుతున్న మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ సౌత్ జోన్ అండర్ -23 మెన్ మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి. కెఒఆర్‌ఎం క్రికెట్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 354 పరుగులు చేసింది. 4 వికెట్ల నష్టానికి 43 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 38.5 ఓవర్లలో 186 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 59.0 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. **మొదటి ఇన్నింగ్స్‌లో అధికంలో చిత్తూరు** : కెఎస్‌ఆర్‌ఎం మైదానంలో జరుగుతున్న వేరొక మ్యాచ్‌లో చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 243 పరుగులు చేసి ఆధిక్యత సాధించింది. అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 59.0 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసి డిక్లేర్ ప్రకటించింది.

మొక్కలు నాటుతున్న అటవీశాఖ అధికారులు

వన్యప్రాణులను సంరక్షించాలి : ప్రిన్సిపల్

ప్రజాశక్తి-కాశినాయన

వన్య ప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ మెర్సీరాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వరికుంట్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కడప డిఎఫ్ఒ సందీప్‌రెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిళ్ల రేంజ్ అధికారి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో వన్య ప్రానుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటించే కార్యక్రమం చేశారు. మొదటగా పాఠశాలలో వన్య ప్రాణుల సంరక్షణ గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో 20 రకాల పండ్ల మొక్కలను అటవీ శాఖ అధికారులు, ప్రిన్సిపల్ మెర్సీరాణి, టీచర్లు విద్యార్థులు అందరు కలిసి నాటారు. మొక్కలు అందించిన విద్యార్థులకు వన్య ప్రాణుల సంరక్షణ గురించి వ్యాసరచన చక్కగా రాసిన వారికి మొదటి రెండవ మూడవ బహుమతులు అటవీ శాఖ అధికారులు అందజేశారు. అడవులు వన్యప్రాణుల గురించి మాట్లాడిన విద్యార్థులకు ప్రిన్సిపల్ మెర్సీ రాణి ఉపాధ్యాయుల ద్వారా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి కృష్ణ, బీట్ అధికారులు కర్ణాకర్, దస్తగిరి, మల్లికార్జున, కిషోర్‌రెడ్డి, ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, పాఠశాల టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. **కడప:** జంతువుల పట్ల మానవతా దృక్పథంతో ప్రవర్తించాలని జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవి శేఖర్ అన్నారు. జంతు శాస్త్రం శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జంతు దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వై.సావిత్రి, అధ్యాపకులు నాగేంద్ర కుమార్ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం : ఉప ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-కడప అర్బన్

ఇంటి వద్దకే ప్రభుత్వం వైద్యం తీసుకువచ్చిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా కోరారు. బుధవారం ఎర్రముక్కపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంత సమీపంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద గల ఖాళీ ప్రదేశ మైదానంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఎపిహెచ్‌బి కాలనీ, అరవింద నగర్, మారుతి నగర్, వైఎం.పల్లి ప్రాంతాలకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష 3వ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోరి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, డాక్టర్‌లు ఐ. శివా నాయక్, నగర అధ్యక్షులు డాక్టర్ పి.సతీష్ రెడ్డి, తహశీల్దార్ శివరామిరెడ్డి, నాయకులు అఫ్జల్‌ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోటకృష్ణ, కార్పొరేటర్లు మాధవి, సుజాత, వి.శిరీష, రామ లక్ష్మణ్‌రెడ్డి, అజ్మతుల్లా ఖాన్, ఇన్‌ఛార్జులు శ్రీరంజన్‌రెడ్డి, సుబ్బారాయుడు, లక్ష్మయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - కొండాపురం

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం-1, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘనస్వాగతం లభించింది. ప్రారంభ భవనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ హన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నారన్నారు. ప్రజాసంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి వాటిని పరుగులు తీయిస్తున్నారని తెలిపారు. ప్రతి పంచాయతీ పరిధిలో సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ తదితర కార్యాలయాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధికి దోహదపడే ఇలాంటి ప్రజా నాయకుడికి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ వెంగళ జగదీశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు కె.వై.చంద్రశేఖర్‌రెడ్డి, జి.విజయ భాస్కర్‌రెడ్డి, చింతా రాజారెడ్డి, సవజ్యోతిరెడ్డి, కొమెరు రామసుబ్బారెడ్డి. రామ లింగేశ్వరరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, యనమల చింతల నాగేష్, సత్య నారా యణరెడ్డి, అల్లం సత్య, రేగడపల్లి నాగేశ్వర్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, ఏటూరు సూర్యనారాయణ రెడ్డి, కొండు రామిరెడ్డి, కొండాపురం బుజ్జి, సుదర్శన్‌రెడ్డి, పెద్దిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ రామాంజల్‌రెడ్డి, ఎంపిడిఒనాగప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి ఎవి రామాంజల్ రెడ్డి, ఆరోగ్య శాఖ అధికారులు, రెవెన్యూ అధికారి ఆనందరావు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్‌బికె ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి

ఉత్తమ ఉపాధ్యాయుడిగా రమణ

ప్రజాశక్తి - ముద్దనూరు



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో (కెమిస్ట్రీ) రసాయన శాస్త్రం ఉపాధ్యాయులు ఎంవి రమణ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఆ మేరకు గురువారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కడప జిల్లా పరిషత్ సభా భవనంలో రమణ అవార్డు అందుకోనున్నట్లు ప్రసాధానోపాధ్యాయుల రాజబాబు తెలిపారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడికి అవార్డు రావడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ అసమర్ధతను ప్రజలకు తెలియజేయాలి

ప్రజాశక్తి - చాపాడు

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతను ప్రజలకు తెలియజేసే బాధ్యత టిడిపి కార్యకర్తలపై ఉందని టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి మల్లెల లక్ష్మీ ప్రసన్న తెలిపారు. బుధవారం మైదుకూరులో టిడిపి నాయకులు తలపెట్టిన రిలే నిరాహార దీక్షల్లో నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. రిలే నిరాహారదీక్షలలో పాల్గొన్న నాయకులకు వారు సంఘీభావం తెలిపారు కార్యక్రమంలో టిడిపి చాపాడు, మఠం, ఖాజీపేట మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మీరెడ్డి, బిసి నాయకులు మేకల బాబు, సుదర్శన్, నారపురెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీను. కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాజీపేట : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండలంలోని పత్తూరుకు చెందిన టిడిపి నాయకులు సారే పిచ్చి నాయుడు, పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, సారె రామానాయుడు ఆధ్వర్యంలో మహిళలతో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక మెయిన్ రోడ్‌లోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టారు.

ఎన్ఐఎ దాడులు బాధాకరం : టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

చైతన్య మహిళా సంఘం సభ్యురాలు నాగమణి ఇంటిపై ఎన్ఐఎ దాడులు బాధాకరమని టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని అన్నా క్యాంటీన్ వద్ద ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నాగమణి ఇంటిపై దాడి చేసి రూ.12.50 లక్షలు నగదు, పలు బుక్కులు సీజ్ చేసి కేసు నమోదు చేశారన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రొద్దుటూరు టిడిపిలో మూడు గ్రూపులున్నాయని అన్నారని, కానీ తామంతా ఎన్నికల్లో కలిసికట్టుగా ప్రొద్దుటూరులో టిడిపి జండా ఎగురవేస్తామని తెలిపారు. టికెట్ ఎవరికి వచ్చినా అందరం కలిసి ఆ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే టిడిపి అత్యధిక మెజారిటీతో గెలుస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, ఖలీల్‌బాషా పాల్గొన్నారు.

కొనసాగుతున్న గిరిజనుల దీక్షలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీ సమీపంలోని ఎస్టీలకు కేటాయిస్తూ ఇచ్చిన స్థలాలను కొందరు భూస్వాములు అక్రమంగా వెంచర్లు వేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఎస్‌టిలు చేస్తున్న నిరసన దీక్షలు బుధవారం రెండోరోజు చేరుకున్నాయి. దీక్షలో వెంకటరమణ, చిన్న గంగాధర్, చెన్నమ్మ, రామ సుబ్బులు, గంగమ్మ పాల్గొన్నారు.

వలీమా వేడుకల్లో ప్రముఖులు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ కుమార్తె వలీమా వివాహ వేడుకలు నెల్లూరులోని కెజెకె కల్యాణ మండపంలో నిర్వహించారు. ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ జిల్లా నుంచి సలావుద్దీన్ బంధుమిత్రులు, అభిమానులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై వరుడికి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు..



వివాహ వేడుకల్లో ప్రముఖులు

ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు..!

ఆకాశాన్నంటుతున్న ధరలు - భారమవుతున్న బతుకులు - విలవిలలాడుతున్న సామాన్య జనం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఏం కొనలేం.. తినలేం.. సామాన్యుల బతుకులు భారమవుతున్నాయి. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పప్పు, ఉప్పు, బేడలు, బెల్లం ఇలా ప్రతి ఒక్కటి ధర కొండెక్కి ఉన్నాయి. వాటిని అందు కోవడం తమవల్ల కావడంలేదని పేదప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బియ్యం, మాంసం, నూనె ధరలు విపరీతంగా పెరిగిపోయాయని వాపోతున్నారు. నోట్లోకి ముద్ద దిగాలన్నా నోట్లు ఖర్చు చేయాల్సి వస్తోందని ప్రజలు లబోదిబోమంటున్నారు. ఏ సరుకు ధర చూసినా భగ్గుమంటోంది. రెక్కాడితేకాని డొక్కాడని సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ధరల ప్రభావాన్ని చూపుతున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరలతో జనం విలవిల్లాడుతున్నారు. అసలే ఉపాధి లేక అల్లాడుతున్న పేద ప్రజల బతుకుల పెరిగిన ధరలతో సతమతమవుతున్నారు. రోజులో ఒక్కపూటైనా రుచికర భోజనం తినలేకున్నామని ఆవేదన చెందుతున్నారు. రోజు మనం ఇంటింటా నిత్యం వినియోగించే పప్పు, బియ్యం ధరలు రాకెట్‌లా దూసుకు పోతున్నాయి. నిత్యావసర ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. గతేడాది ఇదే సమయంలో కందిపప్పు ధర రూ.130 ఉండేది.. ప్రస్తుతం రూ.180కి చేరింది. ఒక కిలో మినప్పప్పు రూ.140కు చేరింది. మార్కెట్‌లో బియ్యం ధరలకు కూడా రెక్కలొచ్చాయి. రెండు నెలల క్రితం వరకు సోనా మసూరి ప్రథమ శ్రేణి కొత్త

బియ్యం 25 కిలోలు రూ.1250 ఉండగా, ప్రస్తుతం రూ.1450కు చేరింది. మార్కెట్‌లో నిత్యావసర ధరలు అందుబాటులో లేకుండా పోయాయి. కొద్ది రోజుల వ్యవధిలోనే ఈ ధరలు రెట్టింపు కావడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. గతేడాది చికెన్ ధర కిలో రూ.160 ఉంటే ప్రస్తుతం ధర రూ.220, మాంసం ధర రూ.650 ప్రస్తుతం ధర రూ.800 ఉంది. మరో వైపు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా నిత్యం పెరుగుతూనే ఉన్నాయి. వాహనదారులు సైతం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. వీటి ప్రభావం నిత్యావసర వస్తువుల రేట్లపై పడుతోందని, ధరల పెరుగుదలకు కారణం ఇదేనని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు.

బతుకు భారంగా మారింది

కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంపుతో పేదల బతుకులు దుర్భరంగా మారాయి. రవాణా ఛార్జీలు పెరిగి నిత్యవసర వస్తువులు, కూరగాయల తదితర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇది పేదలకు అదనపు భారం పడుతుంది. కేంద్రం చమురు ధరలు తగ్గించాలి.

- ధనరాజ్, చిరు వ్యాపారి, పులివెందుల

పని చేసుకుని జీవించడం కష్టంగా ఉంది

పనికి పోతే రోజుకు రూ.200 వస్తాయి. ఏమి కొనాలో, తినాలో అర్థం కాని పరిస్థితి. సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. జీవనం భారంగా ఉంది.

- చెన్నమ్మ, వ్యవసాయ కూలీ, పులివెందుల

ప్రభుత్వం రేషన్ సరుకులు అందించాలి

గతంలో రేషన్ బియ్యంతో పాటు చక్కెర, కందిపప్పు, శనగపప్పు తదితర సరుకులు అందించే వారిని, ప్రస్తుతం బియ్యం, చక్కెర మాత్రమే ఇస్తున్నారు. రేషన్ షాపుల ద్వారా నిత్యవర సరకులు అందిస్తే సామాన్యులకు కొంతైనా భారం తగ్గుతుంది.

- లక్ష్మీదేవి, గృహిణి, పులివెందుల

ప్రజలకు అందుబాటులో వైద్యం

రోగులకు అందుతున్న సేవల గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

ప్రజలకు అందుబాటులోకి వైద్యం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వైద్యసేవల తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోగులతో మాట్లాడి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కంటి వెలుగు ద్వారా కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను తిలకించారు. గర్భిణులు, బాలింతలు, అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, ఎంపిపి టి. లక్ష్మమయ్య, మండల ప్రత్యేక అధికారి సురేష్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ యామిని, మండల వైద్యాధికారులు శ్రీవాణి, ఓబులేసు, ఎంఎస్ తేజ, సర్పంచ్ ప్రసాద్, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు కాత్యాయనీ కన్స్ట్రక్షన్ ఎండి పివి రమణారెడ్డి, రాజేంద్ర నాధరెడ్డి, వేమారెడ్డి, జయ సుబ్బారెడ్డి, అబ్బిరెడ్డి, రామాంజనేయుల రెడ్డి, నిరంజన్ రెడ్డి, నరసింహారెడ్డి, పుల్లయ్య, వైద్య, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బి.కోడూరు : మండలం పరిధిలోని పెద్దులపల్లి గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును డిప్యూటీ డిఎంహెచ్ఒ చంద్రహాసరెడ్డి తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో చర్చించి వైద్యశిబిరంలో రోగులకు మందులు పంపిణీ చేశారు. విలేజ్ హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ వినీత్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్. కంటి స్పెషలిస్ట్ ఎం.కవిత, జనరల్ సర్జన్ డాక్టర్ ఆనిల్‌కుమార్, మండల వైసిపి కన్వీనర్ చౌదరి, రామ కృష్ణారెడ్డి, బి.కోడూరు పిహెచ్‌సి వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశ, ఆరోగ్యమిత్ర ఒ.సుధాకర్‌రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణకు వినూత్నంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రోజురోజుకూ ప్రజాదరణ పొందుతోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం దొరసానిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిపి సానబోయిన శేఖర్ యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ జేష్టాది శారద, సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, తహశీల్దార్ నజీర్ అహ్మద్, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మార్తల ఓబులరెడ్డి, నాయకులు బలరామిరెడ్డి, అరవ మునివర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఆరోపణలు అవాస్తవాలు

ప్రజాశక్తి - చక్రాయపేట

టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవాలని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని గండి దేవస్థానం చైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. గండి క్షేత్రంలో గురువారం ఆయన విలేకరులతో చైర్మన్, పాలకమండలి సభ్యులు రామాంజనేయరెడ్డి మాట్లాడారు. వీరాంజనేయ స్వామి సన్నిధిలో అవినీతి అక్రమాలు జరిగాయని నిరూపిస్తే రాజీనామా చేసేందుకు సిద్ధమేనని, నిరూపించకపోతే ఆయన రాజీనామా చేసేందుకు సిద్ధమేనా అని రాంగోపాల్‌రెడ్డికి సవాల్ విసిరారు. గండి దేవస్థాన పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేసే నాటికి రూ.60లక్షలు డిపాజిట్లు మాత్రమే ఉండేవని, ఇప్పటికీ మూడు కోట్ల పది లక్షలు డిపాజిట్లు చేశామన్నారు. ఆ డిపాజిట్‌తో వచ్చిన వడ్డీతో అన్నదాన కార్యక్రమం చేయాలని పాలకమండలి సభ్యులు, కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారమే చేస్తున్నామన్నారు. రోజుకు 100 మందికి అన్నదాన కార్యక్రమం చేయాలని కమిషనర్ చెబితే 200 మందికి ఆకలి తీరుస్తున్నామన్నారు. లడ్డూ విషయానికి వస్తే 200 గ్రాములతో తయారు చేస్తున్నామని, ఎప్పుడైనా తూకం వేస్తే తగ్గితే ఒకటికి రెండు రోజులు లడ్డూ స్టాక్ ఉంటుందని తడి శాతం 10 గ్రాములు తగ్గవచ్చునని తెలిపారు. అంతకన్నా తక్కువ రాదని వారు పేర్కొన్నారు. సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకుడు రాజా స్వామి, పాలకమండలి సభ్యులు, రామానుజన్‌రెడ్డి, రెడ్డయ్య, ఈశ్వర్‌రెడ్డి, అనూష తేజ, మునెమ్మ, గంగా భారతి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో చైర్మన్, ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు

అటానమస్ ఫలితాలు విడుదల

చాపాడు : 2022-23 విద్యాసంవత్సరం అటానమస్ బ్యాచ్‌కు చెందిన ఇంజనీరింగ్ రెండవ సంవత్సర రెండవ సెమిస్టర్, ఎంబిఎ రెండవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను బుధవారం విడుదల చేశారు. సిబిఐటి కలశాల విద్యార్థులు ఉన్నతస్థాయి ఫలితాలను సాధించారు. అనంతపురం జెయన్‌టియు యూనివర్సిటీ ప్రొఫెసర్ యం.సూర్య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఫలితాలను విడుదల చేశారు. తమ కళాశాల విద్యార్థులు సాధించిన ఈ విజయం పట్ల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మైలవరం: భవ్య శ్రీ హత్యకు కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెనుమూరు మండలంలో ఇంటర్మీడియట్ చదువుతున్న భవ్యశ్రీని నలుగురు చంపి బావిలో పడేయం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రంలో మహిళలకు, అమ్మాయిలకు రక్షణ లేదన్నారు. భవ్యశ్రీ హత్యకు గురై దాదాపు 15 రోజులు గడుస్తున్నప్పటికీ హోం మంత్రి తానేటి వనిత, మహిళా కమిషన్ చైర్మన్ పద్మ ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీయమన్నారు. నలుగురు నిందితులను కఠినంగా శిక్షించి, వారి కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, కోటి రూపాయలు నగదు, 5 ఎకరాల భూమిని ఇవ్వాలని వినయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరంజన్ జెర్మియా, పాల్, కళాశాల ప్రిన్సిపల్ నాగభూషణం, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై కమిటీ సమావేశం

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బాల్యవివాహాలు అరికట్టాలని కమిటీ చైర్మన్, తహశీల్దార్ నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలోని తహశీల్దార్ చాంబర్‌లో బుధవారం కమిటీ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలు అరికట్టుటకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ రంతుల్లయ్య, ఎంఇఒ శివప్రసాద్, ఎపిఎం జగదీశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రవీణ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

చక్రాయపేట : గండి వీరాంజనేయ స్వామి శాశ్వత నిత్య అన్నదాన పథకానికి హైదరాబాద్ నగరం వనస్థలిపురం హెూడా సాయినగర్ వాస్తువులు పుల్లగూర నాగభూషణం ధర్మపత్ని రామలక్ష్మమ్మ వారి కుటుంబ సభ్యులు లక్ష 116 రూపాయలు విరాళం ఇచ్చినట్లు ఆలయ ఎసి అలవలపాటి ముకుందరెడ్డి, చైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. ఆలయ ప్రధాన ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, ఆలయ ఉద్యోగి మురళీకృష్ణ, దాతలు పాల్గొన్నారు.

ఒటిపి ద్వారా ఇకెవైసి పూర్తి చేసుకోవచ్చు

ముద్దనూరు : ఒటిపి ద్వారా కూడా ఇకెవైసి పూర్తి చేసుకోవచ్చని ఎఒ వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. పంట నమోదు చేసిన రైతులతో ఇకెవైసి పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పెనికలపాడు, కె.తిమ్మాపురం గ్రామాల ఆర్‌బికెల్లో జరిగే ఇకెవైసి ప్రక్రియను గురువారం ఎఒ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.

సమస్యలను మనమే పరిష్కరించుకుందాం

జమ్మలమడుగు రూరల్ : మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు రామోజీ ఇమ్మానుయేలు అన్నారు. బుధవారం బాబు జగజ్జీవన్ రావు విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై ప్రభుత్వాలు, పోలీసులు సరైన అవగాహన కల్పించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వినోద్‌కుమార్, వెంకటరమణ, మురళి, ప్రసాద్, ఓబన్న, సాగర్, కిరణ్, సూరి, అరుణ్‌కుమార్, సికే కుమార్ పాల్గొన్నారు.

అరటి ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

పులివెందుల టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను అమరావతి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. బుధవారం బ్రాహ్మణపల్లి సమీపంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించిన అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, అధికారులతో మాట్లాడుతూ ఈ ప్రాస్టింగ్ యూనిట్ ద్వారా అరటి పౌడర్ స్టేమ్ జ్యూస్ హనీ డిప్డ్ బనానా, కప్పులు ప్లేట్లు తయారీ జరుగుతుందన్నారు. దీనివల్ల 700 మంది రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ విజయ్‌రామరాజు, ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, హార్టికల్చర్ అధికారి రాఘవేంద్రరెడ్డి, అధికారులు, వైసిపి నాయకులు బాల రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

చీనీ ధరల పట్ల రైతుల్లో ఆనందం

పులివెందుల రూరల్ : పట్టణంలోని వైయస్సార్ మార్కెట్ యార్డులో బుధవారం ఉదయం సుమారు 97.55 టన్నుల చీనీ కాయలు మార్కెట్‌కు వచ్చాయని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప తెలిపారు. 20మంది రైతులకు ఎలాంటి సూటు లేకుండా మార్కెట్ యార్డులో వేలంపాట ద్వారా వ్యాపారులు చీనీ కాయలను కొనుగోలు చేస్తున్నారన్నారు. బుధవారం చీనీ కాయలు మొదటి రకం అధిక ధర రూ.25,700, రెండో రకం రూ.18,000 పలికాయన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ముద్దనూరు :కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలోని యామవరం గ్రామం వద్ద బైకును గుర్తు తెలియని వాహనం ఢీ కొని గంగన్న (35) అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ చంద్ర మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆరవేటిపల్లెకు చెందిన గంగన్న ఆర్‌టిపిపిలో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి గ్రామం నుండి బైకులో తాడిపత్రిలో ఉన్న తన భార్య దగ్గరికి వెళుతుండగా..ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాయలసీమ జిల్లాల్లో కాంగ్రెస్ ర్యాలీలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాయలసీమ జిల్లాల్లో భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్‌పార్టీ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి నజీర్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం చిత్తూరు జిల్లాలో రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఏమైందనే నినాదంతో ర్యాలీ నిర్వహించామన్నారు. గురువారం అన్నమయ్య జిల్లా మదనపల్లిలో రాయలసీమ ఉత్తరాంధ్రలకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజ్ ఏమైందనే నినాదంతో.. 6న కడపలో కడప ఉక్కు-సీమ హక్కు అనే నినాదంతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. రాష్ట్రకమిటీ నిర్ణయం మేరకు ఈ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాలకు ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు ఎంఎం పల్లంరాజు, పిసిసి గిడుగు రుద్రరాజు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి వీధి సభలలో ప్రసంగిస్తారని తెలిపారు. ప్రజలు విరివిగా పాల్గొని ర్యాలీ, సభలను విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జిలానిబాషా,, వుదూద్‌ఖాన్, మునయ్య, రహిమాన్, రఫి, భాస్కర్, సైమన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు నజీర్

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA
I.A.No. 285/2021 In O.S.No.619/2021

Gaunju Naga Mallaiah.
...Petitioner/Plaintiff
Vs
Telidela Sreenivasulu, S/o. Late Telidela Pedda Venkataiah, aged about 23 years, Hindu, Agriculturist, R/at. Beechuvaripalli, Kotluru Grama Panchayat, Valluru Mandalam, Kadapa District.
...Respondent/Defendant No.2

NOTICE

పై దావాలో మీ పైన జి.నాగమల్లయ్య Permanent Injuction కోరుచు O.S.No.619/2021 దావా వేసినాడు. I.A.No.285/2021లో టెంపరరీ ఇంజక్షన్ కోరుచు పిటిషను వేసినారు. అందులో మీకు సమను, నోటీసు ఇవ్వగా మీరు తీసుకొననందున దావా మరియు ఇంజక్షను పిటిషనులో కోర్టు వారు పబ్లికేషన్ వేసి వాయిదా 10.10.2023వ తేదీన వున్నందున మీరు పై కోర్టులో 10.10.2023 ఉదయం 10.30 గంటలకు హాజరై O.S.No.619/2021 మరియు I.A.No.285/2021 ఆక్షేపణ వున్న ఎడల తెలుపుకొనవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//
S.MASTHAN VALLI, M.Com., L.L.B., Advocate & Notary, KADAPA.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT JUDGE, KADAPA
O.S.No. 8/2023

Shaik Muneer Ahamed, Son of Late Ghouse Mohiddin, aged 48 years, Muslim, Advocate, Resident of Door No.62/54-1, Nabikota, Akkayapalli, Kadapa City and District.
...Plaintiff
Vs
1) Shaik Sahera Bhanu, wife of Shaik Abdul Jabbar, aged 43 years,
2) Shaik Shamsheer Ali, Son of Shaik Abdul Jabbar, aged about 23 years,
3) Shaik Ghousia Begum, D/o. Shaik Abdul Jabbar, aged about 21 years,
All are Muslims, residents of Door No.7/704, Mochampeta, Kadapa City and District.
...Defendants

నోటీసు

పైన తెలిపిన వాది, మీ పై మహారాజశ్రీ కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టు నందు పైన తెలిపిన దావాను దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావా నందు మీరు కోర్టు నుండి పంపిన నోటీసులు తీసుకోనందున, కోర్టు ఉత్తర్వు ప్రకారము పత్రికా ముఖమున మీకు నోటీసును పంపుచున్నాము. సదరు కేసు 19-10-2023 తేదీకి వాయిదా వేసి ఉన్నారు, కావున మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట పై తేదిన ఉదయం గం.10.30 నిమిషములకు ప్రత్యక్షముగా కానీ, లాయర్ గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 19.10.2023

//By Order of the Hon'ble Court//
D.REDDAIAH, S.BALAJI, N.GURUNATH
Advocates, Kadapa City. Cell: 9848270157.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE : KADAPA
Insolvency Petition No.54 of 2023.

Between:
Pedda imamgalla Khadar Basha, Son of Imam Khasim, aged about 37 years, Business, residing in D.No.1/14, Chemullapalli, Kothapeta, Khajipet Mandal, Kadapa District. **...Petitioner**
And
1. Venus Home Appliances Pvt. Ltd., Vijayawada, represented by its Authorized Person - Iron Complex, 76-18-11, Shop No.11, Bhavanipuram, Vijayawada , A.P.-520012.
2. HDFC Bank Ltd., Kadapa. represented by its Branch Manager- D.No.1/1149, Yerramukkapalli, Kadapa City.
3. Suraj Metal Industries, Bangalore, represented by its Authorized Person - Plot No.99, 8th Main, 3rd Phase, Peenya Industrial Area, Bangalore-560058.
4. Bajaja Finance Limited, Proddatur, represented by its Branch Manager - D.No.15/385, Renuka Rani Complex, Mydukuru Road, opt. S.K.C.B. S.School, Proddatur, Kadapa District - 516362.
5. HDB, Kadapa represented by its Branch Manager - Plot No.42/1197-2A , 2nd Floor, Bhagyanagar Colony, Kadapa City-516002.
6. Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Kadapa, represented by its Branch Manager-More Super Market upstairs, N.G.O. Colony , Kadapa City-516002.
7. Chandrayudu , Father's name not known, aged about 40 years, Hindu, r/at 1/917, S.V.D.V. College Road, Yerramukka palli, Kadapa City-516003.
8. Lakhsmi Devi, Father's name not known, aged about 45 years, Hindu, r/at, D.No.1/22, Kothapalli, Khajipet, Kadapa District.
9. Subbaiah, Father's name not known, aged about 50 years, Hindu, R/at D.No.1/22, Kothapalli, Khajipet, Kadapa District. **...Respondents**

GENERAL NOTICE

పైన తెలిపిన పిటిషనరు Insolvency Petitionను U/S 10 of Provincial Insolvency Act 1920 ప్రకారం పైన తెలిపిన ప్రతివాదులపై దాఖలు చేసియున్నారు. సదరు Insolvency Petitionని కోర్టు వారు 30-10-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. ఎవరికైన ఆక్షేపణలు వున్న ఎడల పై కోర్టు యందుపై తేదీన 10-30ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయునని ఈ జనరల్ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

//By Order of the Court//
G. UDAYA KUMAR, B.A., B.L., Advocate, KADAPA CITY.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE :: KADAPA
G.W.O.P.No. 28/ 2023

1. Shaik Shamshunnisa Begum wife of Late Shaik Dawood Saheb, aged about 78 Years, Muslim, Residing at D.No.5/311, Ravindra Nagar, Kadapa City and District.
2. Shaik Mohammed Noorullah Son of late ShaikInayathulla, aged about 17 years, Muslim, Residing at D.No.5/311, Ravindra Nagar, Kadapa City and District, being minor represented by his Paternal Grand Mother i.e. 1st petitioner Shaik Shamshunnisa Begum wife of Late Shaik Dawood Saheb, aged about 78 Years, Muslim, Residing at D.No.5/311, Ravindra Nagar, Kadapa City and District.
...Petitioners
Vs
To whom so ever concern. **...Respondent**

GWOPలో జనరల్ నోటీసు

క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనర్ తండ్రి ఆ ఆస్తిని స్టేట్‌బ్యాంక్, కడప నందు తనఖా ఉంచి లోన్ తీసుకొని ఉన్నాడు. అదే సమయంలో ఆ లోన్‌కు సంబంధించి ఇన్సూరెన్స్ తీసుకుని ఉన్నాడు, తరువాత 2వ పిటిషనరు తండ్రి మరణించడం అయినది అంతకు మునుపే మైనరు తల్లి మరణించడమైనది కావున తల్లితండ్రులు ఇరువురు లేనందున మైనరు అయినటువంటి 2వ పిటిషనర్ షేక్ మహమ్మద్ నూరుల్లా గారికి ఆస్తి నందు హక్కు కలిగి ఉన్నందున వారి తరపున మొదటి పిటిసనరు వ్యవహారము నడిపవలెనని బావించి మైనరు అయిన షేక్ మహమ్మద్ నూరుల్లాకు సంరక్షకురాలిగా అతని నాయనమ్మ అయిన షేక్ షంషున్నిసా బేగంను నియమించుటకు పై కోర్టు నందు పిటిషన్ దాఖలు చేసిఉన్నారు. ఇందుకు ఎవ్వరికైనా అభ్యంతరము మరియు ఆక్షేపణ ఉన్న యడల 16.10.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు నేరుగా కానీ లేక లాయరు ద్వారా కానీ హాజరు అయ్యి ఆక్షేపణ ఉన్న యడల అట్టి ఆక్షేపణ లిఖితపూర్వకముగా కోర్టు నందు దాఖలు చేయవలెను. లేనంతట పరోక్షంలో తీర్మానించెదరు.

SCHEDULE

1. Property purchased by the Shaik Inayathulla under registered Sale Deed Doc.No.4080/2016 Dated :08.08.2016.
All piece and parcel of the house situate in Kadapa District, Kadapa urban sub-District, within Municipal Corporation, 5th Ward, Corporation Ward No.61, akkayapalli, Marati Street, Near Zion School, Akkayapalli Village Fields in S.No.21 to an Extent Ac.0.41 cents out of Ac.1.63 cents, S.No.22 to an Extent Ac.0.36 cents out of Ac.0.57 cents,
In all to an Extent of Ac.0.77 cents out of it plot No.9 to an extent of Ac.0.02 cents and 603 Sq.Links within which constructed RCC house bounded by East: House belongs to Nagendra. West: 26 ft Road. North: Site of others. South: 2ft width joint Sandu Rastha and House belongs to N Subba Reddy situated in Plot.No.8.
2. Insurance policy - SBI LifeInsurance [SBI Life RiNn Raksha UIN:111N078V02]

//By Order of the Court//
Ch. GIRI BABU, B.A., L.L.B., Advocate For Petitioners